క్లుప్తంగా

రిమ్స్ డైరెక్టర్ ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న రిమ్స్ డైరెక్టర్

తాంసి: మండలంలోని వడ్డాడి స్వయంభూ లింబాద్రి లక్ష్మినరసింహ ఆలయాన్ని శనివారం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన డైరెక్టర్‌కు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నరసింహస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, గ్రామపెద్దలు నాందేవ్, నారాయణ, రమాకాంత్ పాల్గొన్నారు.

అట్టహాసంగా ఫుడ్ ఫెస్టివల్



వంటకాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని సరస్వతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ మేళా నిర్వహించారు. తెలంగాణ ఆహార ఆహారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన మేళాలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంటి నుంచే తయారు చేసి తీసుకువచ్చిన వంటకాలతో 56 స్టాళ్లను ఏర్పాటు చేశారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు వాటిని కొనుగోలు చేసి రుచి చూశారు. హెచ్‌ఎం అనురాధ మాట్లాడుతూ తెలంగాణ ఆహారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీవిద్య, పీడీ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండలంలోని నిపాని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన స్వీట్లు, చిరుధాన్యాల వంటకాలను స్టాళ్లలో ఉంచి విక్రయించారు. తమకు ఇష్టమైన వంటకాలను విద్యార్థులు కొనుగోలు చేసి ఆరగించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చింతామన్, ఉపాధ్యాయులు శివారెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని సంతోషిమాత ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండోరోజు శనివారం ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో మొదలైన ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం చండీ హోమం, సాయంత్రం పూర్ణాహుతితో ముగిశాయి. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సన్మానం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం నూతనంగా ఎన్నికైన ఇచ్చోడ మార్కెట్ చైర్‌పర్సన్ సత్యవతి కోటేశ్వర్, వైస్ చైర్మన్ చౌహాన్‌శేషారావుతో పాటు పాలకవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్‌ఖాన్ మాట్లాడారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీ గుర్తించి పదవులు ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కొమరం కోటేష్, క్లాం నారాయణ రెడ్డి, కరుణాకర్, ముస్తఫా, కొత్తూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండలంలోని కరంజి(టి) ప్రాథమిక పాఠశాలలో గత కొన్నేళ్లుగా సేవలను అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను శనివారం సన్మానించారు. పాఠశాల ఆవరణలో ఎండీఎం కార్మికులైన పార్వతీబాయి, పోసానిలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించి చీరలను కానుకగా బహుకరించారు. అనంతరం నూతనంగా పాఠశాలలో ఇటీవల విధుల్లో చేరిన ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్‌ఎం ముంతాజ్, ఉపాధ్యాయులు రూబీనా, రూప, దత్తు, గోవింద్ పాల్గొన్నారు.

డిప్యూటేషన్ రద్దు చేయాలి

నార్నూర్: మండలంలోని గుండాల గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు అక్రమ డిప్యూటేషన్ అధికారులు రద్దు చేయాలని కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి కార్తీక్ రాథోడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఓ అధికారి ఇచ్చిన తప్పుడు సమాచారం మేరకు ఇలాంటి విచారణ జరపకుండా డిప్యూటేషన్‌పై పంపించడం సరికాదన్నారు. కనీసం విచారణ జరిపించిన అధికారులు ఏకపక్ష నిర్ణయం ఎలా తీసుకుంటారని మండిపడ్డారు. వెంటనే అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయకుంటే జెడ్పీ సీఈవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ యువజన నాయకులు ఉన్నారు.

క్రీడలపై ఆసక్తి కనబర్చాలి



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

ఆదిలాబాద్: ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి కనబరచాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఈ నెల 16నుంచి నిర్వహిస్తున్న సీఎం కప్ ముగింపు పోటీలకు శనివారం ఆమె హాజరయ్యారు. జర్నలిస్టులు, ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. అంతకుముందు పోటీలను డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ప్రారంభించారు. ఇందులో డీపీఆర్వో తిరుమల, డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు స్వామి, క్రీడా పాఠశాల శిక్షకులు కబీర్ దాస్, రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలు జరగకుండా చూడాలి



నివేదికలు పరిశీలిస్తున్న డీఆర్‌డీవో సాయన్న

బజార్‌హత్నూర్: ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు జరగకుండా చూడాలని డీఆర్‌డీవో సాయన్న తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన 2023–24 సంవత్సరానికి సంబంధించిన 14వ విడత ఉపాధిహామీ పథకం పనుల సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొని మాట్లాడారు. పనులను పకడ్బందీగా నిర్వహించాలని ప్రతీ జాబు కార్డు దారులకు పని కల్పించే బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లదేనని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలన్నారు. బాధ్యతయుతంగా పని చేయని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సామాజిక తనిఖీ ఎస్‌ఆర్పీ దేవేందర్ మండలంలో గత సంవత్సరం చేపట్టిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన నివేదికను సభ ముందు ఉంచారు. 2023–24 సంవత్సరంలో 30 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.5.23 కోట్ల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులు, రూ.1.39 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో చేపట్టిన 357 పనులకు సంబంధించిన నివేదికను వివరించారు. కార్యక్రమంలో ఏపీడీ కుటుంబరావ్, రాజేశ్వర్, ఏపీవో శ్రీనివాస్, ఎంపీవో మహేందర్‌రెడ్డి, శంకర్, సునీల్‌రెడ్డి, భీంసింగ్, అశోక్, లావణ్య, పార్థసారథి, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



గణిత స్టాల్స్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆదిలాబాద్‌టౌన్: జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లను పరిశీలించి అభినందనలు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గణితం బోధించే ఉపాధ్యాయులను సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంఖ్య సిద్ధాంతంలో శ్రీనివాసన్ ప్రత్యేకంగా పరిగణించపడుతారన్నారు. ముందుగా రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: ప్రతీ విద్యార్థి ఏదైనా ఒకరంగంలో నైపుణ్యత సాధించే విధంగా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఎస్సై తిరుపతి అన్నారు. గణితశాస్త్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గోల్డెన్ లీఫ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాథోడ్, అనిల్‌కుమార్, ప్రిన్సిపల్ రాథోడ్ మౌనిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎడారిఓడలు ఆగమనం



తాంసి మండలంలోని వడ్డాడి సమీపంలో ఎడారి ఓడలు దర్శనమిచ్చాయి. రాజస్థాన్ నుంచి పలు సంచార కుటుంబాలు తమ పశువులు, సామగ్రి, ఒంటెలతో ప్రతీఏటా జిల్లా కేంద్రానికి వస్తుంటారు. పశువులకు పశుగ్రాసంతో పాటు వారికి ఉపాధి లభిస్తుంది. - తాంసి

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్: జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 5 నుంచి 10వ తరగతి చదువుతున్న ఎస్సీ విద్యార్థులు 2024 –25 విద్యా సంవత్సరానికి గాను ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సునితకుమారి ప్రకటనలో తెలిపారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా రెన్యూవల్, ప్రెష్‌కు సంబంధించి ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో ఈ పాస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పరీక్షలకు సన్నద్ధం చేయాలి

తాంసి: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఐటీడీఏ డీడీ వసంత్‌రావు నాయక్ ఆశ్రమ పాఠశాల సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను ఐటీడీఏ డీడీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతంతో పాటు పలు రిజిస్టర్‌లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. హాస్టల్ వార్డెన్ హరీష్, హెచ్‌ఎం సంతోశ్, సిబ్బంది ఉన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

బోథ్: మండలంలోని పార్డి(కె) గ్రామంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు మార్గంలో నడవకుండా, క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. మద్యానికి యువత బానిస కావద్దని సూచించారు. కార్యక్రమంలో యువకులు, నాయకులు పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయండి

ఎదులాపురం: సంగారెడ్డిలో 2025 జనవరిలో నిర్వహించనున్న సీపీ తెలంగాణ రాష్ట నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు.

నిరసన ర్యాలీ..

ఎదులాపురం: బాబా సాహెబ్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి నిర్వహించే నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని అంబేడ్కర్ ఆత్మగౌరవ ఉమ్మడి ఉద్యమ కార్యాచరణ కమిటీ నాయకులు గణేష్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రింట్‌మీడియా ప్రెస్‌క్లబ్ మాట్లాడారు. అంబేడ్కర్ వాదులు, మానవతా వాదులు కదిలిరావాలన్నారు.

ఏడాది పూర్తి చేసుకున్న హనుమాన్ చాలీసా పారాయణం

బోథ్: సొనాల గ్రామంలోని రామాలయంలో హిందూధర్మ జాగరణ మండలి ఆధ్వర్యంలో ప్రతీ శనివారం నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా పారాయణం శనివారంతో ఏడాది పూర్తి చేసుకుంది. ఇది నిత్యం కొనసాగుతుందని సభ్యులు తెలిపారు.

ఉపాధ్యాయులను నియమించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

సిరికొండ: మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాల్లో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేక విద్యార్థుల చ దువులు ముందుకు సాగడం లేదని గ్రామస్తులు అ న్నారు. శనివారం ఎంఈవో రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. పాఠశాల్లో 105 మంది విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారని, అ దనపు ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ఉన్నతాధికారులకు సమస్య తెలిజేసి, పరిష్కరిస్తానని ఎంఈవో రామకృష్ణ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సాధిక్, అజార్, షాంషద్, సర్ఫారాజ్, మజీద్, ఆజాద్, సమీయుల్లా, వాహిద్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆరట్టు మహోత్సవం



శోభాయాత్ర నిర్వహిస్తున్న స్వాములు

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని క్రాంతి నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవం శనివా రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీలోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఆరట్టు పల్లకి ఊరేగింపు ప్రా రంభించారు. ఆరట్టు మహోత్సవానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అయ్యప్ప స్వాములు తరలివచ్చారు. భక్తి గీతాలు, నృత్యాలతో భక్తి పారవశ్యంలో మునిగితేలారు. కార్యక్రమంలో గురుస్వాములు సురేశ్, గణేష్, సూర్యకాంత్, గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో భద్రత చర్యలు పాటించాలి



మాట్లాడుతున్న అదనపు ఎస్పీ సురేందర్ రావు

ఆదిలాబాద్‌టౌన్: ప్రతీ బ్యాంకులో అత్యాధునిక పరికరాలతో భద్రత చర్యలు చేపట్టాలని అదనపు ఎస్పీ బి.సురేందర్‌రావు అన్నారు. స్థానిక పోలీస్ హెడ్‌క్వార్టర్స్ సమావేశ మందిరంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు జిల్లా అధికారులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్‌రూరల్ మండలం రామాయి తెలంగాణ గ్రామీణ బ్యాంలో వారం క్రితం అంతర్రాష్ట దొంగల ముఠా చోరీకి యత్నించగా బ్యాంకు సిబ్బందితో భద్రత చర్యలు, ఏర్పాట్లపై సమీక్షించారు. రాత్రి సమయంలో చుట్టుపక్కల ప్రాంతాల్లో పూర్తిగా కనిపించేలా లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, సీఐలు సునీల్ కుమార్, డి.సాయినాథ్, ఎ.వెంకటేశ్వర రావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వెంకటి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ అధికారి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

'అమిత్‌షా వెంటనే రాజీనామా



నిరసన తెలుపుతున్న దళితసంఘాల నాయకులు



తాంసిలో..

కైలాస్‌నగర్: డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌక్‌లో పార్టీ ఆధ్వర్యంలో వివిధ దళిత సంఘాలతో కలిసి అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హోంమంత్రి అమిత్ షా ఫ్లెక్సీని దహనం చేసి నిరస న వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, భారత్ వాఘ్మారే, నక్క రాందాస్, రత్నజాడే ప్రజ్ఞాకుమార్, జమీల్, శోభతాయి తుల్జపూరే, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

తాంసి: బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని మాలమహార్ సంఘం అధ్యక్షుడు ప్రదీప్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మాలమహార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. మరోకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో సభ్యులు సృజన్, లింబాద్రి, గంపల రాజారాం, రవి, సంతోశ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం ఐబీ చౌరస్తాలో ప్రజా సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అమిత్ షా ఫ్లెక్సీని దహనం చేస్తూ.. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు ప్రభాకర్, కాటం రమేశ్, ప్రజ్ఞశీల్, వెంకటేశ్, భారత్‌చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న మండిపాటు



మాట్లాడుతున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: రైతులతో పాటు ప్రజానీకానికి 420 హామీలనిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వాటి అమల్లో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని మండిపడ్డారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రభుత్వ పథకాలపై సర్వే చేస్తున్నారన్నారు. రుణమాఫీ ప్రకటించిన ఏ ఒక్కరికీ కూడా పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. రైతులు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెండు లక్షల క్వింటాళ్ల సోయా కొనుగోలు చేయాల్సి ఉన్నప్పటికీ కేంద్రాలను ఎత్తి వేస్తున్నారన్నారు. రైతులు ఏమాత్రం ఆధైర్యపడవద్దన్నారు. సమావేశంలో నాయకులు గంద్రత్ రమేశ్, సాజీదోద్దీన్, రాజన్న, జగదీష్, కుమ్ర రాజు, పరమేశ్వర్, గంగయ్య, సతీష్ పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి



రాస్తారోకో చేస్తున్న రైతులు

ఇంద్రవెల్లి: ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతు స్వారాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని దనోరా(బి) గ్రామంలో ప్రధాన రహదారిపై రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర రైతులకు పహాణీలు ఇచ్చి బ్యాంకుల ద్వారా పంటరుణ సౌకర్యం కల్పించారన్నారు. ప్రభుత్వం గిరిజనేతర రైతులకు పంట రుణాలు, రైతు సంక్షేమ పథకాలను వర్తింపచేయడం లేదన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై దనోరా (బి) గ్రామానికి చేరుకొని రైతులతో మాట్లాడి రాస్తారోకో విరమింపచేశారు. కార్యక్రమంలో రైతులు సతీష్, రవి, లక్ష్మణ్, రమేశ్, రాజు, బాలాజీ పాల్గొన్నారు.

సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలి



సమ్మెకు మద్దతు తెలుపుతున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న సీఆర్టీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆదిలాబాద్ మాజీ జెడ్పీచైర్మన్ జనార్దన్ రాథోడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, బీజేపీ నియోజకవర్గ నాయకుడు రితేశ్ రాథోడ్ ఆరోపించారు. సమస్యల సాధనకై సీఆర్టీలు ఐటీడీఏ ఎదుట చేస్తున్న సమ్మె శనివారంతో 6వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్నారన్నారు. సీఆర్టీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. వేతనాలు వెంటనే విడుదల చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, సీఆర్టీలు పాల్గొన్నారు.

ఘనంగా ధ్యాన దినోత్సవం



యోగా చేస్తున్న విద్యార్థులు

ఆదిలాబాద్‌టౌన్: ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో 32 తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శిక్షకులు ప్రకాష్ రెడ్డి ముఖ్య అ తిథిగా హాజరయ్యారు. ధ్యానం విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు, ఎన్‌సీసీ జేసీవో భగీరథ రామ్, ఎన్‌సీసీ కేర్ టేకర్ అధికారి చంద్రకాంత్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని వేదం పాఠశాలలో శనివారం ధ్యాన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐదుగురి రిమాండ్

ఆదిలాబాద్‌టౌన్: అత్తారింటి వేధింపులు తాళలేక ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షీద్‌నగర్‌కు చెందిన వివాహిత తస్లిమ ఫిర్దోస్ (26) ఈనెల 8న యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడింది. రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ కేసులో మృతురాలి భర్తను ఇదివరకు అరెస్టు చేయగా, ఆయన కుటుంబసభ్యులు ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. గత ఆరు నెలల క్రితం ఖానాపూర్‌కు చెందిన తస్లిమ వివాహం ఖుర్షీద్‌నగర్‌కు చెందిన ఎంఏ మతీన్‌తో జరిగింది. అత్తా, మామతో పాటు ముగ్గురు ఆడపడుచులు వేధింపులకు పాల్పడడంతో మనస్తాపానికి గురైన ఆమె అఘాయిత్యానికి పాల్పడింది. మృతురాలి తండ్రి అబ్దుల్ రషీద్ ఫిర్యాదు మేరకు అదేరోజు భర్తను అరెస్టు చేయగా, మిగితా ఐదుగురు పరారయ్యారు. శనివారం కామారెడ్డిలో ఉన్నవారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.


రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



క్రీడాకారులతో కోచ్ సాయి

ఆదిలాబాద్: రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో ఆదిలాబాద్ క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. హైదరాబాద్‌లోని షేక్‌పేటలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ బాక్సింగ్ పోటీల్లో నాలుగు పతకాలు సాధించారు. ఈనెల 19, 20 తేదీల్లో జరిగిన పోటీల్లో నిత్య రెడ్డి, నిఖిల్ కుమార్ గోల్డ్ మెడల్స్ సాధించారు. అదేవిధంగా పవన్ కుమార్, అశ్విని రజత పతకాలతో మెరిశారని కోచ్ సాయి తెలిపారు. ఈ పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించిన ఇద్దరు క్రీడాకారులు 2025 జనవరి 11, 12 తేదీల్లో పాండిచ్చేరిలో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారని వెల్లడించారు.

పకడ్బందీగా సర్వే చేపట్టాలి



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో జవహర్‌లాల్

నార్నూర్: తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శులు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో జవహర్ లాల్ అన్నారు. శనివారం మండలంలోని తాడిహత్నూర్, నాగల్‌కొండ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ సర్వే యాప్‌లో లబ్ధిదారుల వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ప్రజలు పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు ఉన్నారు.